


మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, అక్టోబర్ 15, 2023 పేజీలు :

### విద్యావంతులు

# గెలిపించిన వీరుడు పల్లా

**-పల్లాను విమర్శించే హక్కు ఎవరికీ లేదు**
**-పొన్నాలపై రేవంత్ రెడ్డి చేసిన నీచమైన మాటలను ఖండిస్తున్నాం**
**-టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై మంత్రి ఎర్రబెల్లి ఫైర్**

**జనగామ, అక్టోబర్ 14, మనం ప్రతినిధి:** గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడిన పల్లా రాజేశ్వర్ రెడ్డిని విద్యావంతులు అందరూ కలిసి గెలిపించుకున్న వీరుడని పల్లాను విమర్శించే హక్కు ఎవరికీ కూడా లేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జెడ్పీ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి లతో కలిసి శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అట్టర్ ఫ్లాప్ అవుతుందనీ డబ్బులకు టికెట్స్ అమ్మకుంటున్నరని కాంగ్రెస్ పార్టీ వాల్లే విమర్శిస్తున్నారనీ అన్నారు. రేవంత్ రెడ్డి డబ్బులకు అమ్ముడుపోయి టికెట్లు అమ్ముకుంతున్నాడని, ఇంకా సిగ్గ లేకుండా మాట్లాడుతున్నాడని నీ లాగా మాకు రోత మాటలు రావు, నువ్వు తిమ్మిని బమ్మి చేస్తావనీ విమర్శించారు. గోడలకు పేయింటింగ్ లు వేసే వాడివి నువ్వు నీ బతుకు గురించి ఆలోచించు, నీ కుటుంబ మేంది? నీ బతుకేందనీ, సంవత్సరానికి ఒక పార్టీ మారే బతుకు నీదనీ, కొడంగల్ లో చిత్తుగా ఓడిపోయావు, బ్రోకరు మాటలెందుకు, దమ్మంటే రంగారెడ్డి జిల్లాలో పోటీ చేసి గెలువనీ సవాల్ విసిరారు. రేవంత్ రాగానే కాంగ్రెస్ పని ఖతం అయిపోయిందనీ పార్టీ గ్రాఫ్ ఘోరంగా పడిపోయిందనీ. 15న బీఆర్ఎస్ మ్యానిఫెస్టో తో కాంగ్రెస్ పార్టీ మ్మొత్తం పడిపోతదనీ అన్నారు. ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదు, పక్క రాష్ట్రాలలో 6 గ్యారెంటీలు ఇయ్యని మీరు ఇక్కడ ఇస్తా అంటే ప్రజలు ఎట్ల నమ్ముతరనీ ఒకప్పుడు గిరిజన గూడాలను గ్రామ పంచాయతీలు చేస్తాం, రిజర్వేషన్లు పెంచుతాం అని రాజశేఖరరెడ్డి అన్నారు ఏ ఒక్కటి చేయలేదనీ అన్నారు.

**16న జరిగే సీఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి....**

తెలంగాణ రాష్ట్రంలో జనగామ జిల్లా కేంద్రంలోని నిర్వహించే కేసీఆర్ రెండవ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కెసిఆర్ సభకు వచ్చే కార్యకర్తల కు నాయకులకు అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేశామని పార్కింగ్కు ఇబ్బందులు లేకుండా మండలాల వారీగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**పొన్నాల పార్టీలోకి వస్తే స్వాగతిస్తాం....**

అంత సీనియారిటీ గల వ్యక్తి ని పట్టుకుని రేవంత్ రెడ్డి అంత గోరంగా తిట్టడం సరి కాదనీ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైన పొన్నాల లక్ష్మయ్యకు అవమానం జరిగి పార్టీకి రాజీనామం చేయడం అందరికీ బాధగా ఉందని టిఆర్ఎస్ పార్టీలోకి పొన్నాల వస్తే మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని అన్నారు. దాదాపు 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని పట్టుకొని ఉన్నడనీ పొన్నాల లక్ష్మయ్యపై రేవంత్ రెడ్డి నీచమైన మాటలను ఖండిస్తున్నా.మని దందాలు చేసే బ్రోకర్ రేవంత్ రెడ్డి ఒక మంచి వ్యక్తి ని అలా అవమానించడం కరెక్టు కాదనీ అన్నారు. ఇక మంత్రి కేటీఆర్ ను విమర్శించడానికి రేవంత్ కు అర్హత లేదనీ పెద్ద చదువులు చదువుకుని, అమెరికాలో మంచి కంపెనీలో ఉద్యోగం చేసిన వ్యక్తిని అవమానిస్తావా? కెసిఆర్ పై మాట్లాడే అర్హత నీకు ఉందా అని జాగ్రత్తగా మాటలాడటం నేర్చుకోవాలని అన్నారు. జనగామ పట్టణంలో సీఎం కెసిఆర్ భారీ భహిరంగ సభ ఈ నెల 16 న మధ్యాహ్నం 2:00 గంటలకు ప్రారంభం అవుతుందనీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరుగుతున్న మ్మొదటి మీటింగ్ కి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలనీ కేసీఆర్ దయతో జనగామ జిల్లా అయిందనీ అబివృద్ధి లో జిల్లా ముందు వరసలో ఉంటుందని జనగామ ను మరింతగా అభివృద్ధి చేసే బాధ్యత మాదనీ అన్నారు.

### మచ్చాపూర్‌లో

# ఎమ్మెల్యే సీతక్క ఇంటింటి ప్రచారం

**- కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు గురించి ప్రజలకి ప్రచారం...**
**- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ...**
**- గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ, మైనారిటీ బంధు లబ్ధిదారుల్లో సైతం బిఆర్ఎస్ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు...**
**- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం...**
**- రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ పార్టీదే ములుగు ఎమ్మెల్యే సీతక్క**



**గోవిందరావుపేట, అక్టోబర్ 14, మనం న్యూస్ :** గోవిందరావుపేట మండలం మచ్చాపూర్ గ్రామంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించగా అట్టి ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క విచ్చేసి ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు రైతు భరోసా, యువ వికాసం, గృహలక్ష్మి, గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్య శ్రీ, చేయూత లాంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇటీవల హైదరాబాద్ యందు తుక్కుగూడలో జరిగిన విజయభేరి సభలో ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే -మిగతా 2లో

# నా ఆడపడుచులు ఎవరెస్ట్ అంత గొప్పగా ఎదగాలి

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 14, మనం న్యూస్ :** బతుకమ్మ పండుగ సందర్భంగా కొత్తవాడ తోట మైదానంలో జరిగిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై పండుగ శుభాకాంక్షలు తెలిపి ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ పండుగని తీరొక్క పువ్వుతో ఆడపడుచులు సంతోషంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలని ఆడపడుచులు అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లి ఎవరెస్ట్ అంత గొప్పగా ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పర్వదినం



**రాయపర్తి మండలం, అక్టోబర్ 14, మనం న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఆడపడుచులు ఘనంగా బతుకమ్మ పండుగమొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మ, మహాలయ అమావాస్యను ఘనంగా ఆడి పాడి నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి, తీర్చిదిద్ది ఆటపాటలు, కోలాటాలు అవద్దుల్లేని ఆడబిడ్డల ఆనందాలతో జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక వారసత్వ వైభవం బతుకమ్మ పండుగ సందర్భంగా మన ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు. శనివారం ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మండలంలోని గ్రామాలలో మహిళా సోదరీమణులు బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామంలోని దేవాలయాల్లో చెరువు పక్కన స్థలాల్లో బతుకమ్మలు పాటలు పాడి ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రకృతి పండుగ అయిన బతుకమ్మ ప్రతి సంవత్సరం బొడ్డెమ్మ పండుగ తొమ్మిది రోజులు నిర్వహించుకున్న తర్వాత మహాలయ అమావాస్య పితృ అమావాస్య నుండి తొమ్మిది రోజులు బతుకమ్మలను ఆడి 9వ రోజు సద్దుల బతుకమ్మ నిర్వహించి బతకమ్మకు సద్దులతో నైవేద్యాలను అర్పించి చెరువులు కుంటల్లో నిమజ్జనం చేస్తారు ఇది ప్రతి సంవత్సరం తెలంగాణలో ఆడుకునే ఒక ప్రకృతి ఇచ్చిన వరం దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రకృతిని పూజించే సంస్కృతి తెలంగాణలోని ఉండదనడంలో సందేహం లేదు ఇప్పుడు బతుకమ్మ పండుగ ప్రపంచంలోనే అన్ని దేశాల్లో -మిగతా 2లో

## మద్యానికి బానిసై యువకుడు మృతి

### -దర్యాప్తు చేపట్టిన ఎస్సై గట్ల సుధాకర్



**టేకుమట్ల, అక్టోబర్ 14, మనం న్యూస్ :** టేకుమట్ల మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన దానివేని రమ ఫిర్యాదు మేరకు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం దానివేని రమ భర్త లింగమూర్తి కులం యాదవ వీరిరువురికి ఒక కూతురు ఒక కుమారుడు కలరు వీరిలో కూతురు వివాహం చేశారు. అనంతరం భర్త లింగమూర్తి వయసు 45 హార్ట్ ఎటాక్ తో 15 నెలల క్రితం చనిపోగా అప్పటినుండి కుమారుడు దానివేని రాజ కుమార్ వయసు 25 సంవత్సరాలు అను వ్యక్తి తల్లితో బుధవారం రాత్రి 8:30 కు గొడవపడి ఇంటి పక్కన గల చేనులో గడ్డి మందు తాగి ఉండగా గుర్తించిన తల్లి చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా ఎంజీఎం లో వైద్యం జరుగుతుండగా శుక్రవారం రాత్రి 10 గంటలకు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు పోస్టుమార్టం అనంతరం గ్రామానికి తీసుకువచ్చి దహన కార్యక్రమాలు చేశారు. తల్లి రమ ఫిర్యాదు మేరకు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## మచ్చాపూర్‌లో ...

**మొదటి పేజీ తరువాయి...** అమలు చేస్తాం అని తెలంగాణ తల్లి సోనియమ్మ హామీ ఇచ్చారు అని, వాటిని గడప, గడపకు తిరుగుతూ ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తాం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా ద్వారా ఉచిత విద్యుత్, 2 లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఏటా పట్టాదారులకు 15000/- రూపాయలు, కౌలు రైతులకు 12000/- రూపాయలు, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అను సంధానం చేసి వ్యవసాయాన్ని పండుగ చేస్తాం అని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా మహిళలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 2500/- రూపాయలు అందిస్తామని అన్నారు. చేయూత పథకం ద్వారా వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, వికలాంగులకు, బీడీ కార్మికులకు ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ 4000/- రూపాయల పెన్షన్ అందిస్తామని అన్నారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు ఫీజ్ రీ ఇంబర్సుమెంట్ అందించి పేద విద్యార్థులందరికీ ఉచిత ఉన్నత విద్యను అందించి 5 లక్షల రూపాయల వరకు విద్యార్థులకు అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి ఏటా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. ఈ ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని హామీలు ఇచ్చి ప్రతి ఇంటికి ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఎస్సి, ఎస్టీ లకు 6 లక్షల రూపాయలు కల్పిస్తాం అని, ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇళ్ళ స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామని అన్నారు. అసలు బిఆర్ఎస్ పార్టీ పేదల కోసం సంక్షేమ పథకాలు ఇచ్చారా లేక పార్టీ కోసం ఇచ్చారో అర్థం కావట్లేదని, పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు పంచడం దారుణం అని అన్నారు. నియంత పాలనను అంతమొందించి పేదల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. అలాగే గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు లబ్ధిదారుల ఎంపికలో బిఆర్ఎస్ పార్టీ వారి కార్యకర్తలను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలను, పార్టీ పథకాలుగా మార్చి పేదల అభివృద్ధికి అడ్డుపడ్డారు అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేసి సాగు చేసే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పర్వదినం

**మొదటి పేజీ తరువాయి...**

ఆడుతున్నారు హిందువులకు ఉన్న పండుగలు ఏ ఒక్క పండుగ కూడా తొమ్మిది రోజులు ఆడే పండుగ లేకపోవడం ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ సందర్భంగా తమ తల్లిదండ్రులఇండ్లకు వచ్చి తమ పాత స్నేహితులను తెలుసుకొని స్నేహ సమాచారాలను పూర్తి తెలుసుకుంటారు పరిచయాలని పెంచుకుంటారని సరదాగా ఆడిపాడి ఒకరు ఒకరితో చెప్పుకుంటారని సోదరీమణులు తెలిపారు. ఇలాంటి పండుగలు జరుపుకోవడం మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉందని అంటున్నారు.

# ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఓటర్లను ప్రలోభాలకు గురి






**పర్వతగిరి, అక్టోబర్ 14, మనం న్యూస్:** వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, చింత నెక్కొండ గ్రామంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఫోటోతో వున్న డప్పులు, వాటర్ బాటిల్స్, బ్యాగులు, టిఫిన్ బాక్సులు గ్రామ సర్పంచ్ గటిక సుష్మా మహేష్ ఇంట్లో నిల్వ చేశారని పక్కా సమాచారంతో ఎలక్షన్ స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు శనివారము దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఫోటోను కలిగి ఉన్న డప్పులు 40, వాటర్ బాటిల్స్ 75, బ్యాగులు 79, టిఫిన్ బాక్సులు 72 స్వాధీనం చేసుకున్నారు. అనంతరం



మండలంలోని కల్లెడ గ్రామంలోనీ దొమ్మటి రాజు ఇంట్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఫోటోతో వున్న బ్యాగ్ లను గ్రామంలో పంపిణీ చేస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా 16 బ్యాగులు సీజ్ చేసినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అదికారులు తెలిపారు. తదనంతరం కేసు నమోదు నిమిత్తం పర్వతగిరి పోలీసులకు అప్పగించినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ సురేష్ తెలిపారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి పార్టీ పేరుతో ఉన్న వస్తువులను ఎవరి ఇండ్లలో నైనా నిల్వ ఉంచుకుంటే ఎలక్షన్ కోడ్ సంబంధించి కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో ఎర్రబెల్లి దయాకర్ రావు









**పాలకుర్తి, అక్టోబర్ 14, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం లో మహిళలతో బతుకమ్మ ఆడి పాడి కోలాటం వేసిన మంత్రి రాయపర్తి మండలం కొండూరు, కొలన్ పల్లి, పాలకుర్తి మండలం దర్దేపల్లి, దేవరుప్పుల మండలం లోని దేవరుప్పుల సహా పలు గ్రామాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బతుకమ్మ ఆడారు.కొన్ని చోట్ల కోలాటం ఆడారు.మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ, నియోజకవర్గం లో కలియ తిరిగిన మంత్రి, మహిళలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు





## వర్ధన్నపేటలో బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ ప్రలోభాల పర్వం



**పర్వతగిరి, అక్టోబర్ 14, మనం న్యూస్ :** పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఫోటోతో లంచ్ బాక్సులు, వాటర్ బాటిల్స్, డప్పులు, బ్యాగులు పంపిణీ కి సిద్ధంగా ఉండగా పక్కా సమాచారంతో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ దాడులు నిర్వహించి డప్పులు 40, వాటర్ బాటిల్స్ 75, బ్యాగులు 79, టిఫిన్ బాక్స్ లు 72 సీజ్ చేసింది.

## నూతన సిపి అంబర్ కిషోర్ ఝాకి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**వరంగల్, అక్టోబర్ 14, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ గా నిన్న బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝా ను శనివారం నాడు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ సీపీ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ను అందజేశారు. ఈ సందర్భంగా నూతన సిపికి కలెక్టర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి ఉన్నత అధికారులు సమన్వయం తో పని చేయాలని ఆయన కలెక్టర్ కు సూచించారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్, అక్టోబర్ 14, మనం న్యూస్ :** నగర పోలీస్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝా ను వరంగల్ కలెక్టర్ పి ప్రావీణ్య శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మొండ్రాయిలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు





### - వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి..



**వరంగల్ రూరల్ , అక్టోబర్ 14, మనం న్యూస్ :** సంగెం మండలం మొండ్రాయి గ్రామంలో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి పాల్గొని మహిళలతో బతుకమ్మ ఆడిపాడారు. నేడు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో ఘనంగా జరుపుకొనే పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు. మన ఆడబిడ్డల ఆత్మీయ సంగమం, తెలంగాణ ఆత్మగౌరవ సంబరం బతుకమ్మ అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే బతుకమ్మ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వచ్చే సోమవారం ప్రజావాణి రద్దు



**జిడబ్ల్యూఎంసీ, అక్టోబర్ 14, మనం న్యూస్ :** ఈ నెల 16 వ తేదీ (సోమవారం) జి డబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జిడబ్ల్యూఎంసీ కార్యాలయానికి రాకూడదని ఆయన కోరారు.

## ఎన్‌జిఓఎస్ కాలనీలో బతుకమ్మ ఉత్సవాలు



**ఎన్‌జిఓఎస్ కాలనీ, అక్టోబర్ 14, మనం న్యూస్ :** రాఘవేంద్రనగర్ -2 కాలనీ నుండి బతుకమ్మ తీసుకుని మహిళలు ఉత్సాహంగా వెళుతున్నారు. వెంకటేశ్వర గుడిలో ఎంతో ఘనంగా ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 59 వ డివిజన్ కన్‌టెస్టెంట్, కార్పొరేటర్ మండల సంధ్య, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక, ప్రకృతి పండుగ బతుకమ్మ



**వరంగల్, అక్టోబర్లం 14, మనం న్యూస్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, ప్రకృతి పండుగ బతుకమ్మ పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు మంత్రి ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు బతుకమ్మ పండుగ ప్రతీక, ప్రకృతి ఒడిలో పూచే పువ్వుల పండుగ పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ ప్రభుత్వమే ప్రజల పండుగలను నిర్వహించే గొప్ప సంస్కృతిని సీఎం కెసిఆర్ ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ముఖ్యమైన పండుగలకు ప్రజలకు కానుకలు ఇచ్చి పండుగలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు



**హనుమకొండ, అక్టోబర్ 14, మనం న్యూస్ :** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని పోలీస్ కమిషనర్ కార్యాలయం లో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు, సామాజికవేత్త ఈవి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పాలకవర్గ సభ్యులు డాక్టర్ మాగంటి శేషుమాదవ్, తానా అధ్యక్షులు డాక్టర్ పి ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేసినారు. అనంతరం బదిలీ పై వెళ్తున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, ని మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ కు చేసిన సేవలకు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# వర్దన్నపేట నియోజకవర్గ పాస్టర్స్ మద్దతు ఎమ్మెల్యే అరూరికే





- మూడోసారి లక్ష మెజార్టీతో విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేసిన పాస్టర్స్
- పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే అరూరి

**వరంగల్ రూరల్, అక్టోబర్ 14, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కి వర్దన్నపేట నియోజకవర్గ పాస్టర్స్ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అరూరి రమేష్ మూడోసారి లక్ష మెజారిటీతో విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్దన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలపడమే లక్ష్యంగా గత రెండు పర్యాయలనుండి పని చేస్తున్నానని తెలిపారు. 2014, 2018 ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన వర్దన్నపేట నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. మరోసారి సేవ చేసేందుకు మీ ముందుకు వచ్చానని తమ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట నియోజకవర్గ పాస్టర్స్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ జిల్లా జట్టు ఎంపిక




**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 14, మనం న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ క్రీడ పోటీలను సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో ఆదివారం నుంచి జరుగుతుంది. ఈ రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్ళనున్న వరంగల్ ఫుట్ బాల్ బాలికల జట్టు క్రీడాకారులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ వరంగల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బరుపాటి గోపి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వరంగల్ ఫుట్ బాల్ బాలికల జట్టుకు క్రీడలకు సంబంధించిన పలు సూచనలతో పాటు క్రీడాస్ఫూర్తి తో క్రీడలలో పాల్గొన్ని రాష్ట్ర స్థాయి వరంగల్ జిల్లా జట్టు విజయకేతనం ఎగురవేయాలని క్రీడాకారులతో తెలపడం జరిగింది. జట్టులోని క్రీడాకారుల వివరములు యన్ భువన, యన్ స్వాతి, జే అను, జే మయూరి, జి ఐశ్వర్య, జే మాధురి, జి అరణ్య, జి నిహారిక, బి ఇందు, యస్ వైష్ణవి, యం శ్రీజ, కే మౌనిక, జి వైష్ణవి, టీ.కృపా, పి శ్రీజ, టీమ్ కోచ్ జి ప్రేమ్ ప్రసాద్ రావు, టీమ్ మేనేజర్ గా జ్యోతి ఉన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి




**చిల్పూర్, అక్టోబర్ 13, మనం న్యూస్:** ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పిలుపునిచ్చారు. మండలంలోని లింగంపల్లి గ్రామంలో బస్టాండ్ ప్రాంగణంలో ఓటు హక్కు- అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పౌర సమాచార శాఖ అధికారుల ఆదేశానుసారంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో నిర్వహించే ఓటు హక్కు- అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లింగంపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగిందని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తెలిపారు. అందులో భాగంగానే గ్రామ ప్రజలను ఏకం చేసి గ్రామంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఆటపాటలతో నే కాకుండా ప్రసంగాలతో ఓటు హక్కు పై ప్రజలను చైతన్యం చేశారు. ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండా ప్రజాస్వామ్య బద్ధంగా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రాధాన్యత వివరించడమే కాకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పినమల్ల గద్దర్ సాంబయ్య, గడుపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బొమ్మెర రవి, భామండ్ల పెల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి హరిద్రాభిషేకము



**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 14, మనం న్యూస్ :** నగరంలోని ప్రసిద్ధి కాంచిన భద్రకాళి అమ్మవారిని శనివారం అత్యంత వైభవంగా హరిద్రాభిషేకం చేశారు అంతకు ముందు పూజారులు వైదికమైన క్రతువు నిర్వహించారు హరిద్రమయమైన అమ్మవారి దర్శనాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు భక్తులు తెచ్చిన 40 కిలోల స్వచ్ఛమైన హరిద్ర చూర్ణంతో అమ్మవారిని అలంకరించారు నగర ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో భద్రకాళి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. భద్రకాళి ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆలయ ఈవో శేషు భారతి భక్తులకు సదుపాయాలను కల్పించారు

## బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడిగా డ్యాగల రాజేష్



**నల్లబెల్లి, అక్టోబర్ 14, మనం న్యూస్:** నల్లబెల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి అనుబంధ నల్లబెల్లి యువజన విభాగం అధ్యక్షుడిగా డ్యాగల రాజేశ్ క్రిష్ణ (శనిగరం) ఉపాధ్యక్షులు అనుశెట్టి వినోద్ (రుద్రగూడెం), కొల్లిపాక రంజిత్ (మేడపల్లి), ప్రధాన కార్యదర్శి గా గన్నారపు అఖిల్ (గుండ్లపహడ్), సహాయ కార్యదర్శులుగా మల్యాల ప్రశాంత్ (రాంపూర్), అల్లాపురపు అనిల్ (నారక్కపేట), ప్రచార కార్యదర్శి ఊరటి సాయిరాజ్ (మామిండ్ల వీరయ్యపల్లి) లతో పాటు కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగిందని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు బానోతు సారంగపాని, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఫ్యాక్స్ చైర్మెన్ సిహెచ్. మురళీధర్, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పాలేపు రాజేశ్వర్ రావు, వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, క్లస్టర్ భాద్యులు ఇంగ్లీ శివాజీ, మోహన్ రెడ్డి, ప్రతాప్ సింగ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై పర్వతగిరి జెడ్పీటీసీ దౌర్జన్యం





**పర్వతగిరి, అక్టోబర్ 14, మనం న్యూస్:** వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, తూర్పు తండా గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకుడు జన్నుపరజ్యోతి ప్రచారం నిర్వహించడానికి రావడంతో అతనిపై దౌర్జన్యంగా దాడికి పాల్పడినట్టు తండావాసులు చెప్పారు. దాడిలో కాంగ్రెస్ నాయకుల కారును ధ్వంసం చేసి దుర్భాషలాడుతూ వారిపై చేయి చేసుకున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రచార కార్యక్రమాలు చేసుకునే స్వేచ్ఛ కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసుకున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ మట్టెవాడ, అక్టోబర్ 14, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు యోజకవర్గానికి చెందిన గడల రమేష్ తోపాటు మరో ముగ్గురు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకొని ఎంజిఎంలో చికిత్స పొందుతున్న సందర్భంగా వరంగల్ఎం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఎంజిఎం వెళ్లి వారిని పరామర్శించి వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆత్మహత్యయత్నం చేసుకోవడానికి గల కారణాలను తెలుసుకుని అధైర్య పడొద్దని అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## ఎమ్మెల్యే ఆరూరి ఫొటో వున్న వస్తువులను సీజ్ చేసిన ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్



**పర్వతగిరి, అక్టోబర్ 14, మనం న్యూస్:** మండలంలోని తురకల సోమారం గ్రామంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఫోటోతో ఉన్న బ్యాగ్ ను వాటర్ బాటిల్స్ లంచ్ బాక్స్ లను గ్రామ సర్పంచ్ రాపాక రేణుక నాగయ్య ఇంట్లో నిల్వ చేశారని సమాచారం మేరకు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 180 వాటర్ బాటిల్స్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఫోటోను కలిగి ఉన్న 280 బ్యాగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం కేసు నమోదు నిమిత్తం పర్వతగిరి పోలీసులకు అప్పగించినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ బాబు రావు తెలిపారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి పార్టీలకు సంబంధించిన వస్తువులను ఇండ్లలో నిల్వ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.


# ఆడపడుచులందరికి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు





**- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్ కరీమాబాద్, అక్టోబర్ 14, మనం న్యూస్ :** బతుకమ్మ పండుగ పురస్కరించుకుని కరీమాబాద్ లక్ష్మినగర్ లో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై అడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తు పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు హాజరయ్యారు.





# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...

## -ఉత్సాహంగా నిర్వహిస్తున్న సోదరీమణులు



**టేకుమట్ల , అక్టోబర్ 14 , మనం న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో గల అన్ని గ్రామాలలో సోదరిమణులు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా శనివారం నుండి నిర్వహిస్తున్నారు. శనివారం రోజున పెత్ర అమావాస్య కావడంతో టేకుమట్ల మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో సోదరిమణులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి తీసుకొని గ్రామ దేవత బొడ్రాయి వద్ద పెట్టి డీజే పాటలతో ఉత్సాహంగా ఆడారు పాడారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉందని తొమ్మిది రోజులు ఆటపాటలతో ఆడుకోవడం బతుకమ్మ పాటలతో నృత్యం చేయడం వల్ల ఊరంతా పండుగ వాతావరణం మొదలైందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యార్థికి 60 వేల రూపాయలు ఆర్థిక సహాయం



**రాయపర్తి మండలం, అక్టోబర్ 14, మనం న్యూస్ :** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థికి 60 వేల ఆర్థిక సహాయం చేసిన ఝాన్సీ రెడ్డి మైలారం గ్రామానికి చెందిన శివరాత్రి బుచ్చయ్య యాకమ్మ దంపతుల కుమారుడు శివరాత్రి రాజు హైదరాబాద్ లో ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న సందర్భంగా, రెండవ సంవత్సరానికి అయ్యే ఖర్చు మొత్తం 60 వేల రూపాయలను ఆర్థిక సహాయం ఇస్తూ ఎంబిబిఎస్ పూర్తి అయ్యే వరకు ఖర్చు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డీ ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి తండ్రులకు గ్రామానికి మంచి పేరు తెస్తూ సమాజం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె అశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉల్లెంగల యాదగిరి సరికొండ కృష్ణరెడ్డీ, వరంగల్ జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, నాయకులు ఉల్లెంగాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లిలో అట్టహాసంగా ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ



**రఘునాథపల్లి, అక్టోబరు 14, మనం న్యూస్ :** తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం ఉత్సహంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని శ్రీవ మహాదేవ స్వామి ఆలయం ముందు, బొడ్రాయి, ఆర్య క్షత్రియ భవనం, వెల్ది క్రాస్ రోడ్డు సమీపంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఊయ్యాలో అంటూ ఉత్సహా పూరిత వాతావరణంలో బతుకమ్మ పండుగ ప్రారంభ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో అమావాస్య నుంచి ప్రారంభమయ్యే మెదటి రోజు బతుకమ్మను ఎంగిలిపూలు అని, చివరి రోజు సద్దుల బతుకమ్మ అని అంటారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన ఈ పండుగ రోజు తంగేడు, గునుగు. బంతి, చామంతి పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను మహిళలు పిల్లపాపలతో చేతపట్టుకొని వెళ్లి ..ఒక చోట పెట్టి వలయకారంలో లయబద్ధంగా తిరుగుతూ ఉయ్యాల పాట పాడుతూ ఉత్సహంగా ఆడి పాడడం ఆనవాయితి అనంతరం వారి వెంట తెచకున్న పలహారలను ఒకరి కొకరు ఇచ్చిపుచ్చుకొని మొదటి రోజు బతుకమ్మ వేడుకలను రమణీయంగా జరుపుకున్నారు.

# నిరుద్యోగ యువత ప్రాణాలతో చెలగాటమాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**-ప్రవళిక మరణం ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్యే**

**-ప్రవళిక కుటుంబానికి 50 లక్షల ఏక్స్ గ్రెసియా ప్రకటించాలి**

**చెన్నారావుపేట, అక్టోబర్ 14, మనం న్యూస్ :** చెన్నారవు పేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో మండల నాయకులు మాట్లాడుతు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చనిపోయిన దుగ్గొండి మండలం బిక్కాజి పల్లి గ్రామానికి చెందిన మర్రి ప్రవళిక మరణం ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని అన్నారు.ఆమె కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రెసియా ప్రకటించాలని కాంగ్రెస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు..నోటిఫికేషన్ల రద్దు పేరుతో పేపర్ లీకేజీల పేరుతో నిరుద్యోగ యువకులను దారుణంగా మోసం చేస్తున్న ఈ అధికార పార్టీ బిఆర్ఎస్ ని తెలంగాణ రాష్ట్రం నుండి తరిమికొట్టాలని ప్రజలను కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే యువకులందరికీ ఉద్యోగాలు వస్తాయని కొంతమంది విద్యార్థులు బలిదానాలు చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ దొంగల ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించకపోగా వారి ప్రాణాలు తీసుకునే స్థాయికి ఈ ప్రభుత్వం దిగజారిందని అన్నారు..కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,సర్పంచ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,మాజీ ఎంపీటీసీ బిళ్ళ ఇంద్రసేన రెడ్డి,మైనారిటీ సెల్ మండల అద్యక్షులు అమీరొద్దీన్,అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు బండి హరీష్, అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు పులిశెరు రాజేందర్, నాయకులు బొంత సారయ్య, బుడిగే శ్రీనివాస్, చేవ్వ వెంకన్న, బక్కన్న, జెపాల్ రెడ్డి, పుల్లా రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల అశోక్, యువజన కాంగ్రెస్ గ్రామ అద్యక్షులు లక్క రాజు, బాలు నాయక్, కుండే రవి, లక్క విజేందర్, పడిదం రాకేష్,లావుడ్యా రాజు, నవీన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

